# అడల్ట్స్ ఓన్లీ కథ



# A మోనాలిసా

''కేవల కల్పనా
కథలు కృత్రిమ రత్నము, లాద్య
సత్కథల్
వావిరి పుట్టు రత్నము, లవా
రిత సత్కవి కల్పనా విభూ
షావహ పూర్వ వృత్తములు
సానల దీరిన జాతి రత్నముల్
గావున నిట్టి మిశ్రకథగా నొన
రింపుము నేర్పు పెంపునన్''

''అంటే?''

''కొందరు కవులు కల్పించే కథలు కేవలం నకిలీ ముత్యాల్లా ఉంటాయి. మరి కొందరు కవులు వర్ణించే గాథలు చిన్నెలు వన్నెలు లేక సానబట్టని ముత్యాల్లా సాదాగా ఉంటాయి. ఇంకొందరు కవులు తమ కల్పనా చాతుర్యంతో మెరుగుపెట్టిన కథలు మేలి ముత్యాల్లా భాసిస్తాయని దాని అర్థం. తిరుమల రాయలు తతని ఎలా వ్రాయమన్నారో వసుచరిత్ర అవతారికలో చెప్పుకున్నాడు రామరాజ భూషణుడు. తెలుగు సారస్వతంలో ఇంత గొప్ప ప్రబంధం మరొకటి లేదని విశ్వనాథవారి అభిప్రాయం''

''మీరు మంచి పెయింటరని శారూ చెప్పింది. కాని, మంచి కవులని నాకు తెలియదు''

''మొదటిది సగం నిజం. రెండవది అంతా అబద్ధం''

ఆమె శరత్కాల పూర్ణచంద్రుని వెలుగులా నవ్వింది. ''చమత్కారమా?''

''కాదు నిజం. నేనోమాదిరి చిత్రకారుణ్ణి. అంతే! కవిత్వం రాదు. చదివి ఆనందిస్తానంతే!''

ఆవూళ్ళో తనకేదో సెమినారుందని, తన స్నేహితురాల్ని చూసినట్టూ ఉంటుందని బయలుదేరి వచ్చింది మోనా! తీరా వస్తే శారద లేదు. వాళ్ళక్క డెలివరీకని వెళ్ళింది!

''సారీ, మీకు నావల్ల ఇబ్బందేమో!''

''నన్నిబ్బంది పెట్టే ఫ్రెండ్సు తనకున్నట్టు మా శారూ నాకెప్పుడూ చెప్పలేదే!''


అతని చిరునవ్వులోని ఆకర్షణకి వివశురాలైనట్టు విస్ఫారిత నేత్రాలతో నవ్వింది. ఏదో పరిమళం గుప్‌మని అతన్ని చేరింది. నవ్వుకి సౌరభముంటుందని అతనికనుభవమైంది!

''రెండు రోజులుండాలి'' ఆమె క్రింది పెదవి విల్లులా వొంగింది.

''మీరెన్ని రోజులున్నా నాకిబ్బంది లేదు. నా వంట మీకిబ్బందనిపిస్తే తప్ప!''

''అయ్యో! మిమ్మల్ని వండిపెట్టమని కాదు''

''భలేవారే! మీరతిథిగా వస్తే మీ చేత వండిస్తానా!''



తటవర్తి రామచంద్రరావు

''మీరు చాలా గమ్మత్తుగా మాట్లాడతారు''

''అబ్బే. నాకేం తెలీదు. అంతా శారూయే నేర్పింది. నిజం! కావాలంటే ఫోన్ చేయండి'' అని చటుక్కున రిసీవర్ అందుకున్నాడు.

''మీరు మరీను'' అని అడ్డుపెట్టబోయింది.

''మరి మీరొచ్చినట్టు తనకు చెప్పద్దూ!'' అని నవ్వి శారద లైన్లోకి వచ్చాక ''శారూ! నీకో ప్లజెంట్ సర్ప్రయిజు'' అని టక్కున రిసీవర్ని మోనా చేతుల్లో పెట్టాడతను.

''నిన్నాశ్చర్యంలో ముంచాలని ఫోన్ చేయకుండా వచ్చానే! డిజప్పాయింట్ చేసావు'' అంది మోనా అతన్నే క్రీగంట చూస్తూ.

అతనో నవ్వు నవ్వి వంటింటివైపు వెళ్ళిపోయాడు. కాఫీ కప్పులతో తిరిగి వచ్చిన అతనితో ''శారూ మాట్లాడుతుందిట!'' అంటూ రిసీవర్ని అందించింది ఆమె.

''తను సెమినార్కని వచ్చిందిట. ఎక్కడో హోటల్లో ఉండమంటే ఏం బావుంటుంది? మీకు కాస్త శ్రమ తప్పదు. సారీ అండీ!'' అంది శారద.

''అదేమిటి శారూ! నీకెప్పుడూ వండి పెట్టనట్టు మాట్లాడావేం?''

''అబ్బ, అదికాదండీ! దానికి కాస్త మొహమాటం. వచ్చిన పనయిపోగానే..''

''వెళ్ళిపోతుందంటావ్! డోన్ట్‌వర్రీ! ఎన్నాళ్ళున్నా నాకభ్యంతరం లేదు''

అతనన్న దానికి శారద ఏమందో మోనాకి తెలియలేదు కాని, ఆ ఊహకే ఆమె కపోలాలు మందారముద్దలైనాయి. అధరాలు చిత్రంగా అదిరాయి. కళ్ళు సోగలు తీరాయి.

రిసీవర్ పెట్టేసి ''కాఫీ ఎలా వుందో చెప్పండి'' అన్నాడు.

రుచి చూసి ''వావ్! ఎక్సలెంట్‌గా ఉంది'' అంది.

''మీరు తాగగలిగేలా ఉంది. అది నా అదృష్టం''

కాఫీ తాగుతున్నప్పుడు టీపాయ్ మీద సగం తెరిచిన పుస్తకాన్ని అందుకొని ''నేనొచ్చేసరికి ఏదో చదువుతున్నారు'' అంది మోనా.

''అవును. వసుచరిత్ర!''

అప్పుడే ఆ పద్యానికర్థమడిగితే అతను చెప్పాడు. ''సంస్కృతం నుంచి అనువదించో, అనుసరించో తెలుగులోకి తెచ్చుకున్న గ్రంథాల గురించి మనమెక్కువగా వింటుంటాం. కానీ శ్లేషాలంకారంతో వచ్చిన ఇంత గొప్ప ప్రబంధం సంస్కృతంలో కూడా లేదని దీన్ని ఆ భాషలోకి అనువాదం చేస్తారు తెలుసా!''

''మన గ్రంథాల గురించి మనకు తెల్సింది చాలా తక్కువ''

''ఈతరం వాళ్ళకి పత్రికలు చదవటానికే టైం లేదు. ఇంక ప్రబంధాల గురించి ఏం తెలుస్తుంది?''

''నిజమే! మీరు చెప్పేదాకా నాకీ సంగతులు తెలియవు''

ఆమె బాత్రూముకి వెళ్ళాక అతను వంట పనిలో పడ్డాడు. కూర, కుక్కరు స్టౌమీద పెట్టి అతను వచ్చేసరికి ఆమె చెంపల తడి తుడుచుకుంటూ కనిపించింది. అప్పుడే మంచులో తడిసిన గులాబీల గుత్తిలా అతనికనిపించింది.

''అక్కడ నిలువుటద్దముంది'' అన్నాడు బెడ్రూము చూపిస్తూ.

''ఫర్వాలేదండీ!'' బిడియంతో చిక్కిన ఆమె నడుము సొగసుగా ఒంపుతిరిగింది.

''మీరు ఫ్రీగా లేకపోతే నా ఆతిథ్య లోపమనుకుంటాను''

''అబ్బే, అదేం లేదు'' అని నవ్వి వాళ్ళ బెడ్రూములోకి నడిచింది. జడేసుకుంటూ అంతా కలయ జూసింది. ఎక్కడికక్కడ అమరినట్లున్నాయి. శారూ ఊళ్ళో లేకపోయినా దేనికీ చెక్కు చెదరనట్టుగా ఉంది. ఇద్దరిదీ ఒకే అభిరుచి కాబోలు.. ఆ మాటే తిరిగి వచ్చి అతనితో అంది.

''ఊహు! ఇక్కడేదీ పెర్మనెంటు కాదు. వారం పోతే శారూ అన్నీ మార్చేస్తుంది'' అని నవ్వాడు.

కుర్చీమీద రెండు చేతులూ ఆన్చి వయ్యారంగా ముందుకొరిగి నిలబడింది. ఆమె బుగ్గల్లో రంగులు పూసుకుంటున్న కెంపులు. వాటి కాంతుల్ని తన కనుదోనెలకెత్తుకుంటూ అతను! జుంటి తేనెని చెమరిస్తూ వింతైన ఆహ్వానాలు పలికే ఆమె అధరాలు. ఆమె ఒంపుసొంపుల ఒరవడిలో ఇరుక్కుపోయి తనని సవరించమంటున్న ఒంటిపేట బంగారు గొలుసు. ఆమె ఎత్తుగుండెలనొత్తుకుంటూ కొంటెగా నిక్కి చూస్తున్న లాకెట్! రాగ రస రంజిత పరాగాలను విరజిమ్ముతున్న ఆమె అందాలు.. అతన్ని శిలాప్రతిమను చేసి నుంచోబెట్టాయి.


మరుక్షణమేమయ్యేదో! తలుపు చప్పుడయి ఇద్దరూ ఒకేసారి త్రుళ్ళిపడ్డారు.

తలుపు తీసాడతను. ''అమ్మగారికి..'' అంటూ మల్లెమాలని అతని చేత బెట్టింది పూలమ్మి.

తెరచిన తలుపుల్లోంచి ఆమెకు స్పష్టంగా కనిపిస్తోంది మోనా. 'అమ్మాయిగారెవరు? అమ్మగారేరి?' అన్న ఆరాలు ఆమె తీయకముందే పూలందుకుని చటుక్కున తలుపేసేసాడు.

## థ్రిల్లింగ్

వెండితెరపై మెరుపులు మెరిపించి ఇప్పుడు చిన్నితెరపై తన సత్తా నిరూపించుకుంటున్న తారలు చాలామంది ఉన్నారు. ఇప్పుడు సెక్సీ తార ప్రియాంకాచోప్రా వంతు వచ్చినట్టుంది. స్టార్ ఒన్‌లో ప్రసారం అయ్యే 'ఇండియా కాలింగ్'లో ఆమె నటించి చిన్నితెరపై కన్పించాలనే వాంఛని నెరవేర్చుకుంది. ఈమధ్యే ప్రసారమైన ఈ ఎపిసోడ్‌లో ఆమె చాలా అందంగా కన్పించిందంటున్నారు. మొత్తానికి ప్రియాంకా స్టయిల్ మారిపోయిందంటున్నారు.



''శారూకి వాడికగా పూలిచ్చే అమ్మాయి. చూసిందంటే వంద ప్రశ్నలేస్తుంది'' అన్నాడు.

అతను పూలందించబోతే ''అబ్బే! వద్దండీ!'' అంది ఆమె మొహమాటంగా.

''అలవాటు లేకా? అభ్యంతరమా?''

''ఊహు! అదేం కాదు''

ఇంతలో కుక్కరు కూతపెడితే టీపాయ్ మీద పూలమాల నుంచి వంటింట్లోకి వెళ్ళిపోయాడు.

ఆమె గబుక్కున ఆ మాలందుకొని బెడ్రూములోకి వెళ్ళి అద్దంలో చూసుకుంటూ తన జడలో తురుముకుంది. అప్పుడే ఆమె దృష్టి గోడ మీదున్న పెయింటింగ్ మీద పడింది.

మాధవుని రాక కోసం ఎదురుతెన్నులు చూస్తున్న రాధ! 'రాధనురా ప్రభూ! నిరపరాధనురా! అనురాగ భావనా రాధ నమగ్న మానసనురా!' అని క్రిందగా కేప్షను. కవితా హృదయంతో వేసిన చిత్రం. జీవకళ ఉట్టిపడుతోంది. మూలగా చిన్న అక్షరాలలో 'శేఖర్'. ఏదో తియ్యని అనుభూతితో ఆమెకొళ్ళు పులకలెత్తింది. తన్ను తాను సంబాళించుకుంటూ బయటికి నడిచింది.

మధ్యగదిలో కేన్వాసుపై ప్రకృతి సోయగాలు. ఆకాశాన్ని ముద్దాడే కొండల మధ్య నుంచి ప్రసరించే లేత సూర్యకిరణాల అందాలు. మంచు చీరను చుట్టుకున్నట్టుగా ఉండి దేశానికి పెట్టని గోడల్లాంటి హిమగిరుల సుందర రూపం. నిటారైన చెట్లతో పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడే అడవితల్లి అందాలు. కాలుష్యపు కోరలకి పర్యావరణం విషతుల్యమౌతోందని, దాన్ని కాపాడుకోకపోతే మానవ కోటికి మనుగడ లేదని సున్నితంగా హెచ్చరిస్తూ కాలానుగుణంగా వేసిన చిత్రమది! ఎంత గొప్ప భావన! తాదాత్మ్యంగా చూస్తూ పరిసరాలు మర్చిపోయింది మోనా!

రాజశేఖర్ చిన్నగా దగ్గటం వినిపించి స్పృహలోకి వచ్చింది. ''శారూ చెపితే అతిశయోక్తులనుకున్నా. మీరింత గొప్పగా చిత్రాలు వేస్తారని నాకు తెలియలేదు. ఇంతవరకు మీరెందుకు ఎగ్జిబిషను పెట్టలేదు?''

''నేనింకా ఆ స్థితికి చేరుకున్నానని అనుకోను''

''అది మీ మోడెస్టీ! నిన్న మొన్న కుంచె పట్టుకున్న వాళ్ళు ప్రదర్శనలిచ్చుకుంటున్న రోజులివి. మీరు పదేళ్ళుగా వేస్తున్నారుట కదా! ఒక గేలరీ వాళ్ళని అడగండి. మీడియాకి చెప్పండి. ఓసారి రేవ్ రివ్యూస్ రావాలే కాని ఆ తర్వాత మిమ్మల్ని వరూ ఆపలేరు! నేనిది ముఖస్తుతిగా అనటం లేదు. నిజం!''

''ప్రస్తుతం మనకి ఆకలి వేస్తున్నది నిజం. భోజనం చేద్దాం పదండి''

ఆమె నవ్వి అతనికి వడ్డనలో సాయపడింది. భోజనం చేస్తూ ''శారూ అబద్ధం చెప్పలేదు. మీకు రాని విద్య లేదనుకుంటాను. నిజంగా మీ వంట చాలా బావుంది'' అంది.

''అలాగనకపోతే రేపు మీకు భోజనం పెట్టనని భయమా!''

ఆమె అన్నం పొలమారేలా నవ్వింది.

''అచ్చం తెలుగు వాళ్ళమ్మాయి కదా! మీకీ పేరెలా వచ్చింది?''

''నన్ను మా అమ్మ కడుపుతో ఉన్నప్పుడు మా నాన్నగారు పేరిస్ వెళ్ళారు. లవ్రే మ్యూజియంలో లియోనార్డో డావెన్సీ వేసిన 'మోనాలిసా' చిత్రాన్ని చూసి ముగ్ధులయ్యారట! అదే కారణం!''

''మీరింత చక్కగా నవ్వగలరని మీ నాన్నగారు ముందే ఊహించారన్న మాట!''

ఆమె నవ్వులో పున్నమి వెన్నెల వెల్లి విరిసింది. ''పొగడ్తల్లో పెట్టి రెట్టింపు తినిపించారు''

''మీరు డైటింగ్ చేస్తున్నానని ముందే చెప్పకపోయేరా! బియ్యం తగ్గించేవాణ్ని''

''అబ్బ, మీరు మరీను..'' అని మురిపెంగా నవ్వింది.


వాళ్ళలా కబుర్లలో ఉండగా కరంటు పోయింది. ''చీకట్లో ఇక్కడెందుకు? రండి డాబా మీదకి వెళ్ళి చల్లగాలిలో కూర్చుందాం!''

అది శరద్రాత్రి. గగన సౌధాంగణమున దేవతాస్త్రీలు దీపాలు తీర్చిన వేళ, సరస రాకా సుధాకర కరములందు కలకలమనుచు శృంగార సరసి నవ్విన వేళ-పిట్టగోడ మీదకి పాకి వచ్చిన సన్న జాజి తీగల గుబురుల్లో కుప్పలుకుప్పలుగా పూచిన పూల పరిమళాలను వాళ్ళు పంచుకున్నారు. మధుపవన వీచికల్లో చక్కిలిగింతలు పోయేరు.

''కరంటు పోయిందని వాళ్ళని

## ఆలోచన

**కొంతమంది తారల పేర్లు చూస్తే సీనియర్ తారల పేర్లు గుర్తుకొస్తాయి. 'బంగారం' చిత్రంతో జనం ముందుకి వచ్చిన మీరాచోప్రాని చూస్తే ప్రియాంకా చోప్రా పేరు గుర్తుకొస్తుంది. 'ఈచిత్రంలో నటించే అవకాశం లభించడం ఎంతో హేపీగా ఉంది. అయితే ఈచిత్రం అంతగా హిట్ కాకపోయినా ఆమెకి అవకాశాలు బాగానే వస్తున్నాయి. 'తెలుగులో మంచి కథలు వింటున్నాను. అయితే వేటిని సెలెక్ట్ చేసుకోవాలో ఆలోచిస్తున్నాను. ప్రస్తుతానికి 'సత్యంశివం సుందరం' సినిమాలో నటిస్తున్నాను' అంటోంది మీరా.**



తిట్టుకుంటాం కాని...వాళ్ళలా చేయకపోతే బయట వెన్నెల ఇంత అందంగా కురుస్తుందని మనకెలా గుర్తుకు వస్తుంది? గాలి యింత ఆనందాన్నిస్తుందని అనుభవానికెలా అందుతుంది? ప్రకృతి యింత మనోహరంగా ఉంటుందని మనకి జ్ఞాపకమెలా వస్తుంది?''

''మీరన్నది నిజం. టీవీలకతుక్కుపోయి ప్రపంచంలో ఉండే అందాన్ని, ఆనందాన్ని మర్చిపోయారు మన వాళ్ళు'' అంది మోనా.

ఆ తర్వాత ఆమె సెమినార్ గురించి, ప్రాజెక్టుల గురించి అతనడిగాడు. అతని జాబ్ గురించి, అతని బంధువుల గురించి ఆమె అడిగింది.

గంటన్నర గడిచినా లైట్లు రాకపోయేసరికి అతను క్రిందకెళ్ళి ఫోన్ చేసి వచ్చాడు. ''ఎక్కడో బ్రేక్ డౌనట. ఈ రాత్రికి కరంటు వచ్చేలా లేదు. సారీ, మీరు మా యింటికి వస్తే చీకట్లో కూర్చోపెట్టాల్సి వచ్చింది''

''భలేవారే! కరెంటుని మీరు తీసివేయలేదు కదా!''

క్రిందకి బయలుదేరి వస్తుండగా మెట్ల మీద ఆమె తూలి పడబోయి గబుక్కున అతని భుజం పట్టుకుంది. ''జాగ్రత్త!'' అని ఆమె చేయి పట్టుకుని అతను నెమ్మదిగా క్రిందకి నడిపించాడు.

కొవ్వొత్తి వెలిగించాడు. కదలాడే ఆ వెలుగులో ఆమె కొత్త అందాలతో తళుకులీనింది. ఆ మురిపెలకతను కొన్ని క్షణాల పాటు చిత్తరువే అయినాడు. తన సొగకళ్లని అలవోకగా త్రిప్పుకుందామె. అతను చకితుడై దృష్టి మరల్చుకున్నాడు.

''మీరు లోపల పడుకోండి'' అని మధ్యగదిలో చాప తెచ్చి వేసుకున్నాడతను.

''ఉహు! నా మూలంగా మీరిక్కడ పడుకుంటారా? నయం!''

''సరే, మనకి వాదనెందుకు? ఇద్దరం ఇక్కడే పడుకుందాం''

ఆ గదిలో నవ్వులు నర్తించాయి. అతను రెండు చాపలు, పరుపులు, తలగడలు, దుప్పట్లు తెచ్చి పక్కలు వేస్తూంటే ఆమె అతనికి సాయం చేసింది. కప్పుకోటానికని వేరే దుప్పటినిస్తే ''అబ్బే, చలి లేదు కదా!'' అంది.

''ఓ రాత్రి వేళ చలి వేయచ్చు''

మస్కిటో కాయిల్ వెలిగించాడు. మంచినీళ్ళెక్కడున్నాయో చెప్పాడు. అవసరానికుంటుందని టార్చిలైటిచ్చాడు. ''ఇంకా ఏవన్నా కావాలనిపిస్తే మొహమాటపడకుండా నన్ను లేపండి. పర్వాలేదు'' ఆమె ఊ కొట్టగా చూసి అతను పక్క మీద వాలాడు.

ఆమె ఎప్పుడు నిద్రలోకి జారిందో అతనికి తెలియదు. అటుతిరిగి పడుకుందని తానిటుతిరిగి నిద్రకొరిగాడు.

ఎప్పుడో అర్ధరాత్రి వేళ గుప్పుమని లైట్లు వెలిగినట్లనిపించి అతనికి మెలకువ వచ్చింది. పక్కకి తిరిగి చూసి అప్రతిభుడయ్యాడు. ఆమె చేతులు గుత్తిలా ముఖం పైకి ముడిచిపెట్టుకొని ఇటు తిరిగి పడుకుంది. పడకలో వొత్తిగిల్లినప్పుడు కాబోలు పయ్యెద పక్కకి జారిపోయి ఆమె ఒంపుసొంపుల అందాలన్నిటినీ ఒలకపోస్తోంది. ఆమె తనూలత మన్మథుని విల్లులా వొంపుతిరిగింది. చీర కుచ్చెళ్ళు నాభిక్రిందకి జారితే పచ్చని పొట్ట మీదున్న పుట్టుమచ్చ నిగనిగలాడుతూ ముద్దులొలుకుతోంది. బిగుతైన జాకెట్టు హుక్సు విడిపోయి ఆమె వక్షోజాల వొంపులు సొగసులొలికిస్తున్నాయి...ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలకవి ఊసులాడుతూ రెచ్చకొడుతూంటే కొన్ని క్షణాలలాగే పిచ్చివాడిలా చూస్తూండిపోయాడు.

అతికష్టంమీద దృష్టి మరల్చుకొని గబుక్కున లేచి వెళ్ళి మంచినీళ్ళు త్రాగాడు. తర్వాత ఆమెకు దగ్గరగా వచ్చి మునివేళ్ళమీద కూర్చుని ఆమె తలగడ క్రిందున్న దుప్పటి తీయబోయి ఆమె నిద్రలేస్తుందని భయపడినట్టు మరో దుప్పటి తెచ్చి ఆమె మీద ఒబ్బిడిగా కప్పాడు. నైట్ లాంప్ వేసి కరంటు పోకముందు ఆన్‌లో ఉండిపోయిన స్విచ్‌లన్నిటినీ ఆఫ్ చేసాడు.

★ ★ ★

ప్రొద్దున్నే లేచి స్నానం చేసి వంట ప్రయత్నంలో పడ్డాడతను. ఆమె సాయం చేస్తానంది. వద్దని వారించి ఆమెను సెమినార్‌కి సిద్ధం కమ్మన్నాడు. ఆమె బాత్రూముకి వెళ్ళాక న్యూసు పేపరు తిరగేస్తూ మధ్య గదిలో నిలబడ్డాడు.

అధాత్తుగా ఆమె పిచ్చికేక పెట్టినట్టయి అటు తిరిగాడో లేదో ఎలా తలుపులు తీసుకు వచ్చిందో ఒక్క పరుగున వచ్చి అతన్ని వాటేసుకుని గట్టిగా కౌగలించుకుని కళ్ళు మూసుకుంది. పేపరు క్రింద పడేసి ఆమెనే పొదివి పట్టుకుని ''ఏం జరిగింది?'' అని కంగారుగా అడిగాడు.

''బొ..బొద్దింక'' అంది ఆమె అతన్నింకా కరుచుకుపోతూ.

స్నానం చేస్తూ చేస్తూ వచ్చిందేమో ఆమె పచ్చని ఒంటి మీద నుంచి ముత్యాల్లా కారుతున్న నీళ్ళు ఆదరాబాదరాగా ఆమె చుట్టబెట్టుకు వచ్చిన చీర లోంచి ఇంకి అతని పొడి బట్టల్ని తడుపుతున్నాయి! ఆమె గాఢ పరిష్వంగానికి ఎగసి పైకి పొంగి వచ్చిన ఆమె వక్షోజాలు అతనిలో నిప్పుని రాజేసేలా అతని గుండెలనొత్తుతున్నాయి. క్షణం పాటు ఆ గదిలో కాలం స్తంభించింది!

సర్వశక్తుల్నీ కూడదీసుకుని ఆమె కౌగిలిని మృదువుగా విడిపించుకున్నాడు. ''కంగారు పడకండి. ఇక్కడ బొద్దింకలు లేవు'' అని బాత్రూములోకి వెళ్ళి ఆమె పొడి బట్టలు తెచ్చిచ్చాడు.

''సారీ!'' అని తలదించుకుంటూ ఆ బట్టలందుకొని ఆమె బెడ్రూములోకి వెళ్ళిపోయింది.

ఆ తర్వాత ''టైమవుతోంది. రండి భోంచేద్దాం'' అని అతనొచ్చి చెప్పేవరకూ ఆ గది బయటకి రాలేదు.

వాళ్ళు భోజనం చేస్తున్నంతసేపూ అతనేమీ జరగనట్టు మాట్లాడుతున్న ఆమెకు గొంతు పెగల్లేదు. తర్వాత అతనే సెమినార్ హాలు దగ్గర దించినా, సాయంత్రం రిసీవ్ చేసుకొని ఇంటికి తీసుకు వచ్చినా అతని ముఖంలోకి చూడలేక ఆమె ముఖం చాటు చేసుకుంది. గత దినం గలగల త్రుళ్ళిన ఏరు ఈనాటికి వడి తగ్గి పారినట్లు ముక్తసరిగా మాట్లాడింది. అతను పలకరిస్తేనే పలికింది. అడిగిన దానికే జవాబిచ్చింది.


అతనామె సెమినార్ విశేషాలడుగుతూ ఆమె మనస్సుని తేలిక పరిచాడు. ఓ పక్క వంట పని చేసుకుంటూ ఆమె అడక్కుండానే తమ పెళ్ళి ఫోటోలు తెచ్చి చూపించాడు. తర్వాత శారదా తనూ ఎక్కడెక్కడికి వెళ్ళారో చెప్పాడు. ఆ స్థలాల ఫోటోలు చూపించాడు. ఆఖరున తను వేసిన శారద రూపురేకలు నించుకున్న శకుంతల వర్ణ చిత్రాన్ని చూపించాడు.

''శారా నిజంగా చాలా అదృష్టవంతురాలు'' అలా అంటూంటే ఆమె గొంతుకెందుకో గద్గదమైంది.

అతనది గుర్తించలేదు. అతని దృష్టి శారద ఫోటోపైనే ఉంది. ''కాదు. ఆమెను చేసుకోవటం నా అదృష్టం''

★ ★ ★

సెమినార్ అయిపోయాక మోనాని రైలెక్కించాడు రాజశేఖర్. ఇంట్లోంచి బయలుదేరే ముందు కొత్తచీర పేకెట్‌ని ఆమె చేతబెడితే ఆమె తెల్లబోయింది.



''శారూ ఉండుంటే మీ పాదాలకి పసుపు రాసి మరీ యిచ్చేది'' అని నవ్వాడతను.

రైల్లో అతను తెచ్చిచ్చిన పళ్ళు అందుకుంటు న్నప్పుడు అంతవరకూ ఆపుకుంటూ వచ్చిన కన్నీళ్ళు ఆమె బుగ్గల మీదకి జలజల జారివ చ్చాయి.

ఆమె తలని తన చేత్తో స్పృశిస్తూ ''ఏమిటిది మోనా! ఎందుకని?'' అన్నాడు ఆర్ద్ర కంఠంతో.

చటుక్కున రుమాలుకి కళ్ళొత్తుకుని ''ఎందుకో, ఇంటికి వెళ్ళాక చదువుకోండి'' అని చిన్నగా నవ్వి ఓ కవర్ని అతని చేత బెట్టింది ఆమె.

రైలలా కదలటం తడవు ఆఘమేఘాల మీద ఇంటికి వచ్చి కవర్ని తెరిచాడు.

''శ్రీ శేఖర్!

వాస్తవంలో నేను వచ్చింది సెమినార్ కోసం కాదు. కేవలం శారూతో వేసిన పందెం కోసం. అవును. ఇది నిజం!

నా గురించి కొద్దో గొప్పో శారూ మీకు చెప్పే వుంటుంది. అందుకే నేనెందుకు పెళ్ళి చేసుకోలే దని మీరడగలేదు. మీరడక్కపోయినా ఇప్పుడు మీకు చెప్పాల్సింది ఉంది.

శారూ నేనూ ఒకే వయస్సు వాళ్ళం. నాకింకా పెళ్ళి కాకపోవటానికి కారణం నాక్ఇష్టం లేకకాదు. మగవాళ్ళంటే అసహ్యం వల్ల. నాకు జీవితంలో తారసపడిన వాళ్ళంతా నామీద కామదాహంతో చేయివేసిన వాళ్ళే కావటం వల్ల!

ఎదిగీ ఎదగని వయస్సులో ఉండగానే నా తండ్రి చనిపోయాడు. అది నాకు శాపమైంది. అన్నద మ్ముల ఆప్యాయత అంటే ఏమిటో ఎరుగను. పిన తండ్రిగారింట్లో పెరిగాను. కూతురులాంటిదా న్నన్న పాపభీతి లేకుండా ఓనాడు ఆ మహానుభా వుడు నామీద అత్యాచారానికి దిగాడు. తర్వాత రక్ష ణనిస్తాడనుకున్న మేనమామ ఇంటికి చేరితే...ఆయనా, ఆయన కొడుకూ వావివరు సలు మరచి వంతులు వారీగా నన్ను వేధించారు. ఆ తర్వాత మా అక్క పురిటికి సాయానికని నేవెడితే మా బావగారే పాలల్లో మత్తుమందు కలిపి నాపై అత్యాచారం చేయబో యాడు. ఇలా ఆత్మబంధువులనుకు న్నవాళ్ళంతా నా పాలిట రాక్షసులుగా మారేసరికి నాకు పురుషజాతి మీదనే అసహ్యం కలిగింది. అందుకనే నేను పెళ్ళికి విముఖురాలినయ్యాను.

అంతా అలాంటి వాళ్ళు కాదు. వాళ్ళల్లోను ఉత్తములుంటారం టుంది శారూ! అవకాశం దొరికే వరకే...ఆ తర్వాత ఎవరేనా ఒక్కటే అని నేను వాదించాను. తన భర్త అలాంటి వాడు కాదండి. కావాలంటే పరీక్ష పెట్టమని సవాల్ చేసింది. అందుకే అది వూళ్ళో లేదని తెలిసే మీ యింటికి వచ్చాను. నేను వచ్చింది మిమ్మల్ని పరాభవించా లని, నా అందచందాలతో భ్రమపెట్టి మీ మతి పోగొట్టాలని, నామీద మీరు చేయి వేసిన వెంటనే మీ చెంప వాయించాలని. గర్వంగా ఆ సంగతి శారూకి చెప్పాలని!

మీ మేడ మీద నుంచి దిగి వచ్చేటప్పుడు నిజంగా తూలి కాదు కావాలని మీ మీదకి తూలి మీ భుజం వాటేసుకున్నాను. మీరు నాకిచ్చింది మీ చేయి ఆసరా! ఆ రాత్రి పనికట్టుకునే పమిటని జార్చి నా జాకెట్ హుక్కు విప్పుకొని అర్ధనగ్నంగా మీ ముందు పడుకున్నాను. వేటగాడిలా రెడ్‌హేండె డ్‌గా మిమ్మల్ని పట్టుకుందామని వలపన్నుకుని కూర్చున్నాను. మీరు చలించలేదు. నా సిగ్గుని కప్పుతూ మీరు నా మీద దుప్పటి కప్పి వెళ్ళిపో యారు. మర్నాడు ప్రొద్దున్న బొద్దింకకి భయపడి నట్టొచ్చి మిమ్మల్ని సరాసరి తడి బట్టలతో కౌగలిం చుకుని ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నాను. మీరిక తప్పించుకోలేరనుకున్నాను. అప్పటికీ మీ నిగ్రహం సడల్లేదు. ఏదో చిన్న పిల్ల భయపడింద న్నట్టు నా వెన్నురాసి నా పొడి బట్టలు తెచ్చిచ్చారు.

అప్పుడే మీ కాళ్ళమీద పడి క్షమాపణ చెప్పుకో వాలనుకున్నాను. కానీ మీ ఉన్నత వ్యక్తిత్వం ముందు నిలబడగల అర్హత నాలో నాకు కనిపించ లేదు. ఎంత త్వరగా శారూ దగ్గరకి పరిగెత్తిపోయి ఆమెకు క్షమాపణ చెప్పుకుందామా అని నా మన స్సులో ఆతృత పడ్డాడను.

నేనోడిపోయినందుకు ఇప్పుడు సిగ్గుపడటం లేదు. మీలాంటి మహోన్నత హృదయుడ్ని చూసాక మీ చేతుల స్పర్శలోని ఉదాత్తతకి నాలో ఎన్నడూ ఎరుగుని సంచలనం కలిగింది. తొలిసారి నాలో స్త్రీత్వం తొంగి చూసింది. ఒక్కే ఒక్కసారి మిమ్మల్ని తనివితీరా కౌగలించుకుని ముద్దెట్టుకో వాలన్న కాంక్ష నాలో కలిగింది.

ఏ పిచ్చి పని చేస్తానో అని భయపడుతూ మీరు పిలిచే వరకూ బెడ్రూములోంచి బయటకి రాలేక పోయినదందుకే! తర్వాత ఏమీ జరగనంత మామూలుగా మీరు మాట్లాడుతుంటే నేను చేసిన పనికి సిగ్గుతో బిక్కచచ్చిపోయాను.

'బ్రతుకొక అతుకుల బొంత కారాదు. జీవి తంలో అనుభవాలు ఒక తియ్యని అనుభూతిగా మిగలాలి' అని ఎవరో కవి అన్న మాటలు నిజం చేయాలన్న తహతహతో ఇంటికి వెడుతున్నా. మీ అంత ఉత్తముడు కాకపోయినా మీలో సగం మంచి తనమున్న మనిషి దొరికితే చాలన్న కోరిక నా గుండెల్లో మొగ్గ తొడుగుతోంది.

అంతవరకూ- మీతో మీ డాబా మీద వెన్నెట్లో గడిపిన మధురక్షణాలే నా పాలిట వరమని భావి స్తాను. మీ అనుమతి లేకుండా మీమీద నేను చేసిన ప్రయోగాలకి నన్ను క్షమించరూ!

-మోనాలిసా''

ఒకసారి కాదు రెండు సార్లు కాదు. పదిసార్లు చదివినా అతనికి తనివి తీరలేదు. మోనామీద ఆప్యాయతతో అప్రయత్నంగా అతని కళ్ళు చెమ్మగి ల్లాయి.

'నువ్వూహిస్తున్నంత ఔన్నత్యం నాలో లేదు మోనా! నువ్వు పెట్టిన పరీక్షలో నేనోడిపోయాను. నీ అందాలు చూసినప్పుడు నా మనస్సు చలించిన మాట వాస్తవం. నువ్వు నన్ను కౌగలించుకున్న ప్పుడు నా అణువణువూ నీ మీద కోరికతో వేగిపో యిన సంగతి నిజం. నేను నిగ్రహించుకున్నది నా అంతఃశక్తి వల్లకాదు. ఒక్క తప్పటడుగు వేస్తే మన ముగ్గురి జీవితాల్లో కలతలు రేగుతాయన్న ఇంగిత జ్ఞానం నాలో మిగిలి వుండటం వల్ల! నువ్విలా పరీక్ష పెట్టటానికి వస్తున్నావని నాకు ముందే తెలి యటం ఒకందుకు మంచిదైంది. యాదృచ్ఛికంగా శారూ నీతో ఫోన్లో మాట్లాడుతుంటే నేను చాటుగా విన్నాను. ఆ సంగతి మీ యిద్దర్కీ తెలి యదు. అదంతా నా గొప్పతనమని మీరనుకుంటు న్నారు. కాని, ఆ సంగతి నా మనస్సాక్షికి తెలుసు. నేనిది ఒప్పుకోటానికి సిగ్గుపడటం లేదు. ఒక్క మాట నిజం. ఆడది అవకాశమివ్వనంత కాలం చాలామంది మగవాళ్ళు నీతికి నిలబడగ లరు. వాళ్ళల్లో నేనూ ఒకడ్ని. నీకో సంగతి చెప్పాలని వుంది. కానీ మగ జాతి మీద ద్వేషాన్ని ఇప్పుడే కరిగించు కుని కొత్త ఆశలతో మీ యింటికి వెడు తున్న నీతో నిజం చెపితే నీకు జరిగే మేలుకన్న కీడే ఎక్కువ. అందుకే ఈ మాటలన్నీ నాలోనే మిగుల్చుకుంటు న్నాను. నాకంటే ఉత్తముడు నీకు దొర కాలని మనసారా ఆశిస్తున్నాను' అని తనలో అనుకోకుండా ఉండలేకపో యాడు రాజశేఖర్.

☆

